ఈకాలం
THE HONEST TELUGU DAILY

## శ్రీ సరస్వతీ శిశు మందిరం పాఠశాల భవన నిర్మాణానికి పూర్వ విద్యార్థిని విరాళం..

# రూ. 50వేలు

ఈకాలంన్యూస్, ఆదిలాబాద్‌పాత హౌసింగ్ బోర్డ్ కాలనీలోని శ్రీ సరస్వతి శిశు మందిర్, ఉన్నత పాఠశాల నూతన భవన నిర్మాణ మహాయజ్ఞంలో పూర్వ విద్యార్థిని సవిత రవీందర్ రావుత్ భాగస్వామ్యమయ్యారు. 1993-94 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థిని సవిత రవీందర్ రావుత్ సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు భావనే సంజీవ్ కి ₹50,000/ విరాళం అందజేశారు. ఈ మొత్తాన్ని పాఠశాల నూతన భవన నిర్మాణం కొరకు వినియోగించ నున్నారు.



విరాళం అందజేస్తున్న సునీత రవీందర్

ఈ సందర్భంగా సవిత రవీందర్ మాట్లాడుతూ చదువుతో పాటు సంస్కారాన్ని, దేశభక్తిని నేర్పి.. త lన జీవితానికి దిశానిర్దేశం చేసిన మాతృ సంస్థకు కృతజ్ఞతగా ఈ సహాయం చేస్తున్నానని, ఉన్నత స్థాయిలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు పాఠశాల ఋణం తీర్చుకోవాలని, అందరి సహకారంతోనే భవన నిర్మాణం పూర్తయి భావి తరాలకు మెరుగైన వసతులు అందుతాయని పేర్కొన్నారు.

కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చెదల రాజేశ్, రావుత్ రవీందర్, పోషకులు కోస్నం కృష్ణ కుమార్, నగరపు ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు. విద్యా దానం అన్ని దానాల్లో కంటే గొప్పదని, పూర్వ విద్యార్థులంతా ఈమెను స్ఫూర్తిగా తీసుకొని విరాళాలు అందజేసి భవిష్యత్ తరాలకు ఫలాలు అందించాలని పాఠశాల యాజమాన్యం కోరింది.



